సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 31 ,చీఫ్ ఎడిటర్ : వల్లి మధుసూదన్ చారి,వెల రూ. 4/-, ఆదివారం 15-02-2026



రిపోర్టర్లు కావలెను

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449

హంస కలం వార్త


## నేను జోక్యం చేసుకోకపోతే అది అణు యుద్ధంగా మారేది



భారత్, పాక్‌లపై టారిఫ్‌ల హెచ్చరిక బాగా పనిచేసింది

రెండు దేశాల ఘర్షణలో 10 యుద్ధ విమానాలు నేలకూలాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్: గత ఏడాది భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే చొరవ తీసుకొని ఆపేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ప్రకటించారు. మిగతా 2లో

## గాజాపై వాక్యూమ్ బాంబ్‌తో ఇజ్రాయెల్ దాడి!



గాజాలో ఇజ్రాయెల్ అత్యంత భీకరమైన 'వాక్యూమ్ బాంబ్'ను ప్రయోగించిందన్న ఆరోపణలు వెలువడ్డాయి.


'ది రెస్ట్ ఆఫ్ ది స్టోరీ' నివేదిక ప్రకారం, ఈ బాంబులు మొదట గాలిలో భారీ అగ్ని గోళాన్ని సృష్టిస్తాయి.

జెరూసలేం : గాజాలో ఇజ్రాయెల్ అత్యంత భీకరమైన 'వాక్యూమ్ బాంబ్'ను ప్రయోగించిందన్న ఆరోపణలు వెలువడ్డాయి. మిగతా 2లో

## అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ గెలుపు

మజ్లిస్ మద్దతుతోనే చాలాచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ విజయం సాధించాయని, అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి బీజేపీ ఓడించే ప్రయత్నం చేశారని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు ఆరోపించారు.

తమ పార్టీ గెలుపును అడ్డుకునే లక్ష్యంగా రెండోస్థానంలో కాంగ్రెస్ కానీ బీఆర్ఎస్ ఏది ఉంటే ఆ పార్టీకి ఓటు వేయాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా ముస్లిం ఓటర్లకు పిలుపునిచ్చారని మండిపడ్డారు.




మజ్లిస్ మద్దతుతోనే చాలాచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ విజయం సాధించాయని, అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి బీజేపీ ఓడించే ప్రయత్నం చేశారని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు ఆరోపించారు.తమ పార్టీ గెలుపును అడ్డుకునే లక్ష్యంగా రెండోస్థానంలో కాంగ్రెస్ కానీ బీఆర్ఎస్ ఏది ఉంటే ఆ పార్టీకి ఓటు వేయాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా ముస్లిం ఓటర్లకు పిలుపునిచ్చారని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మిగతా 2లో

## మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటన

ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ

తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి, ప్రపంచస్థాయి ప్రణాళికలతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తీర్పు ద్వారా ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని ఆయన శుక్రవారం పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వెలువడిన ఫలితాల ప్రకారం, 116 మున్సిపాలిటీలకు గాను 66 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేసింది.

7 కార్పొరేషన్లలో 3 చోట్ల స్పష్టమైన మెజారిటీ సాధించగా, మరో కార్పొరేషన్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది.

ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని మరో 37 మున్సిపాలిటీలలో కూడా పీఠాలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.




తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి, ప్రపంచస్థాయి మిగతా 2లో

## భయభ్రాంతులకు గురి చేసి గెలిచారు



- ఓటర్లను.. బీఆర్ఎస్ అభ్యర్థులను అధికార పార్టీ నాయకులు , పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికలలో గెలిచారు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.
- శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలుపొందిన 16 మంది కార్పొరేటర్ లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.
- బీఆర్ఎస్ ను ఓడించడానికి అన్ని పార్టీలు ఏకం అయ్యాయని తెలిపారు.

ఓటర్లను.. బీఆర్ఎస్ అభ్యర్థులను అధికార పార్టీ నాయకులు , పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికలలో గెలిచారు అని మిగతా 2లో

## అమెరికాతో ఒప్పందం దేశీయ వస్త్ర రంగానికి మరణశాసనం

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత్-అమెరికా మధ్య కుదిరిన నూతన వాణిజ్య ఒప్పందం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఈ ఒప్పందంపై ఇప్పటికే లోక్ సభలో ప్రస్తావించిన ఆయన..తాజాగా ఓ ప్రత్యేక మైన వీడియోను



విడుదల చేశారు.

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారత్-అమెరికా మధ్య కుదిరిన నూతన వాణిజ్య ఒప్పందం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందంపై ఇప్పటికే లోక్ సభలో ప్రస్తావించిన ఆయన.. మిగతా 2లో

## నోయిడా మెట్రో విస్తరణ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం

దేశ రాజధాని అభివృద్ధికి సంబంధించి కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.


11.6 కిలోమీటర్ల మెట్రో లైన్ నిర్మాణానికి రూ.2,254 కోట్ల రూపాయల కేటాయింపులు చేపడుతున్నట్లు పేర్కొంది.

నాలుగేళ్లలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపింది.



ఢిల్లీ: దేశ రాజధాని అభివృద్ధికి సంబంధించి కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నోయిడా మెట్రో విస్తరణ ప్రాజెక్టుకు మిగతా 2లో

## కేటీఆర్ ఆఫర్‌పై ఎమ్మెల్యే కూనంనేని స్పందన



- కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యధిక స్థానాలు గెలుచుకున్న సీపీఐ
- తాము మద్దతు ఇస్తామని కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి తెలిపారన్న కూనంనేని సాంబశివరావు
- మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని స్పష్టీకరణ

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఏ పార్టీకి స్పష్టమైన మిగతా 2లో

## మున్సిపల్ ఎలక్షన్స్ ట్రైలరే.. అసలు సినిమా ఉంది



- బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది..
- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.
- బంజారాహిల్స్‌లోని జాగృతి కేంద్ర కార్యాలయంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి , ఎమీా ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## కేసీఆర్‌ను కూడా ప్రజలు ఓడించారు

అన్ని ప్రయత్నాలు చేసినా ప్రజల మనసు గెలవలేకపోయారు

పట్టణాల్లో కూడా బీఆర్ఎస్‌నే ప్రధాన ప్రత్యామ్నాయంగా ఓటర్లు నిలబెట్టారు

తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కూడా కామారెడ్డిలో ప్రజలు ఓడించారన్న కేటీఆర్

తెలంగాణకు 'నేనే రాజు నేనే మంత్రి' అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

'నేనే రాజు నేనే మంత్రి' అనుకునే పిచ్చి తుగ్లక్‌లు చాలామంది ఉంటారని, చరిత్రలో కూడా ఒక తుగ్లక్ ఉండేవాడని ఎద్దేవా చేశారు

అలా అనుకున్నవారు ఎందరో గాలికి కొట్టుకుపోయారని అన్నారు.ప్రజల చైతన్యాన్ని ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని అన్నారు.

ఈ దేశంలో ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ వంటి నాయకులు సైతం ఓడిపోయారని గుర్తు చేశారు.

తెలంగాణ సాధించిన కేసీఆర్ వంటి నాయకుడిని కూడా కామారెడ్డిలో దురదృష్టవశాత్తూ ప్రజలు ఓడించారని అన్నారు.

అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడో స్థానానికి వచ్చారని గుర్తు చేశారు.

ఇలా నేనే రాజు నేనే మంత్రి అని రేవంత్ రెడ్డిలా విర్రవీగిన వాళ్లు వచ్చారు, పోయారని... కానీ దేశం, ప్రజల చైతన్యం అలాగే ఉందన్నారు.



తెలంగాణకు 'నేనే రాజు నేనే మంత్రి' అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'నేనే రాజు నేనే మంత్రి' అనుకునే పిచ్చి తుగ్లక్‌లు చాలామంది ఉంటారని, మిగతా 2లో

## 'ఎన్ని విమర్శలు, వెటకారాలు చేసినా కాంగ్రెస్‌కే పట్టం కట్టారు'



- ఈ ఎన్నికలు కవితకు సంతోషాన్ని ఇచ్చి ఉంటాయని వ్యాఖ్య
- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉండదన్న పీసీసీ ప్రెసిడెంట్

నిజామాబాద్: తమ పార్టీపై ఎన్నో విమర్శలు, వెటకారాలు మాట్లాడినా ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు మిగతా 2లో

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

ఆదివారం 15-02-2026

## మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేసిన

### సర్పంచ్ పిన్నపురెడ్డి జ్యోతి మాధవరెడ్డి



చారకొండ **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** చారకొండ మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు శనివారం రామచంద్రపురం గ్రామ సర్పంచ్ పిన్నపురెడ్డి జ్యోతి మాధవరెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిన్నపురెడ్డి జ్యోతి మాధవరెడ్డి మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని, విద్య, మహిళా సంక్షేమం, పేదల, గృహవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని ఆమె అన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, ఎన్నికల్లో చెప్పినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళు తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ దివ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి హారిక, ఉప సర్పంచ్ యాతం నిరంజన్, వార్డు మెంబర్లు వెంకట్ రెడ్డి, మల్లయ్య, ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు విభూది వీరకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డబ్ల్యూజెఐ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరపున బియ్యాన్ని అందజేసి ఆర్థికంగా తోడ్పాటు అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాశం ఎల్లయ్య, ఓరగంటి సంపత్, పులి సంతోష్ గౌడ్, భీమనాది వెంకటేష్, వడ్నాల తిరుపతి, జాలి నరేష్ రెడ్డి, నేరెళ్ల నరేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి



**ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా,ఆదిశిల క్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దాసంగాలు మ్రొక్కులు సమర్పించుకున్నారు. దేవాలయం వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ సత్య రెడ్డి నిర్మించిన అన్నదాన సత్రంలో గార్లదిన్నె హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు క్యూ పద్ధతిలో వెళ్లి అన్నదానం స్వీకరించారు.

**రేపు మహాశివరాత్రి...**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని శ్రీ శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్, ఈవో తెలిపారు. తెల్లవారుజామున 5 గంటల నుండి స్వామివారికి రుద్రాభిషేకం చేయించే భక్తులు రూ.200 చెల్లించి సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవచ్చని వారు తెలిపారు. స్వయంగా రుద్రుడే తపమాచరించి శ్రీమహావిష్ణువును ఆదిశలపై వెలిసేందుకు కారణమయ్యాడు కావున ఇట్టి క్షేత్రం హరిహర క్షేత్రంగా పిలువబడుచున్నది.

## జైపూర్ భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు

**ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** జైపూర్ మండల్ వేలాల జాతర రానున్న భక్తులకు ఇబ్బంది కలగకుండా ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు పూర్తి చేసినట్లు ఎంపీడీవో సత్యనారాయణ ఎంపీవో బాబురావు తెలిపారు జాతర వద్ద త్రాగునీటి సరఫరా గోదారి ఘాట్లో ఏర్పాటు చేసామని భక్తులకు వైద్యం సేవలకు శిబిరం ఏర్పాటు చేశామని అన్ని సౌలత్తులు కల్పించినట్టు వెల్లడించారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని పేర్కొన్నారు

## కెసిఆర్ కు తుప్రాన్ పట్టణ సమస్యలను వివరించిన చింతల దశరత్,


### 2వ వార్డు, 16వ వార్డు సమస్యల్ని పరిష్కరించాలని కోరిన చింతల దశరత్

### బుడగ జంగాల సమస్యల్ని పరిష్కరించాలని కోరిన చింతల దశరత్...



**ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** తూప్రాన్ పట్టణ మున్సిపాలిటీ టిఆర్ఎస్ 16 వార్డుల గురించి మరియు ప్రత్యేకంగా రెండో వార్డ్ అవినాష్ రెడ్డి (అప్పిరెడ్డి) గురించి ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో మాట్లాడడం జరిగింది. పార్టీ నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవి. వాటిని మా తుప్రాన్ ప్రాంతంలో దీ=టా నాయకునిగా ముందుకు తీసుకెళ్తానని చింతల దశరత్ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యంగా తుప్రాన్ లో 2వ వార్డు, అలాగే 16వ వార్డు సమస్యల వివరించారు..మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా స్పందించారు. అన్ని విషయాలను, సమస్యలను పరిష్కరం దిశగా వెళదాం అని కెసిఆర్ అన్నట్టు అయన తెలిపారు. పార్టీని బలోపేతానికి కృషి చేయాలనీ కెసిఆర్ చింతల దశరత్ కు తెలిపినారు. చింతల దశరత్ కెసిఆర్ కు ధన్యవాదములు తెలిపారు.

## పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక



వనపర్తి ప్రతినిధి, **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** మహాశివరాత్రి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ, ఇది మాఘ మాస కృష్ణ పక్ష చతుర్దశి నాడు వస్తుంది. పరమశివుడు విషం మింగి లోకాన్ని రక్షించిన రాత్రిగా, శివపార్వతుల వివాహ వేడుకగా శివుడు లింగాకారంలో ఆవిర్భవించిన దినంగా దీనికి గొప్ప ప్రాముఖ్యత ఉంది.ఈ రోజున ఉపవాసం, జాగరణ శివనామస్మరణతో ఆధ్యాత్మిక శక్తి లభిస్తుంది.మహా శివరాత్రి రాత్రి శివుడు లింగ రూపంలో ఆవిర్భవించాడని, అదే మొదటి లింగమని పురాణాలు చెబుతున్నాయి. సముద్ర మథన సమయంలో లోక రక్షణార్థం పరమేశ్వరుడు హాలాహలం (విషం) మింగినప్పుడు, ఆయనకు మెలకువ తెప్పించడానికి దేవతలు రాత్రంతా నిద్రపోకుండా జాగారం చేశారు.శివుడు పార్వతీదేవిని వివాహం చేసుకున్న పవిత్రమైన రాత్రిగా దీనిని భావిస్తారు.రాత్రంతా నిద్రపోకుండా శివారాధన చేయడం వల్ల శరీరంలోని శక్తులు పునరుజ్జీవితమై, ఆధ్యాత్మిక పరిణతి కలుగుతుందని, పాపాలు నశిస్తాయని నమ్మకం. ఈ రాత్రి శివుడు సృష్టి, స్థితి, లయకారుడిగా తన విశ్వ నృత్యాన్ని (తాండవం) ప్రదర్శిస్తాడని ప్రతీతి అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే శక్తిగా శివుడు భావించబడతాడు. మహాశివరాత్రి నాడు ఉపవాసం ఉండి, బిల్వ పత్రాలతో బిల్వపత్రాలతో శివునికి రుద్రాభిషేకం చేయడం అత్యంత శ్రేయస్కరం మహాశివరాత్రి సందర్భంగా హిందూ భాంధువులకందారుకి శుభాకాంక్షలు.

## దళితవాడలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలి

### గెలిచిన కౌన్సిలర్లు దళితవాడల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

### 61 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఐదో వార్డ్ కౌన్సిలర్ బి.వెంకటేష్

### 330 ఓట్ల మెజారిటీతో గెలుపోందిన కౌన్సిలర్ సిపిఎం గంధం మదన్

### వనపర్తి జిల్లాలోనే అతి తక్కువ అరు ఓట్లతో గెలుపొందిన మొదటి మహిళ 21వ వార్డ్ కౌన్సిలర్ ధనలక్ష్మి







వనపర్తి ప్రతినిధి, **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** వనపర్తి జిల్లాలోని దళిత వార్డులు అయిన 5,18, 21 వార్డులో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించి కనీస సౌకర్యాలు మెరుగుపర్చాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు. కౌన్సిలర్ ఎలక్షన్లో ఓట్ల కోసం పలు హామీలు ఇచ్చి కౌన్సిలర్లుగా గెలుపొందారు. కుల వివక్షతో ఉపాధి, కనీస సౌకర్యాలు అందక అనేక సమస్యలతో వెనుకబడిన దళిత వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ , శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు, తాగునీటి సమస్య, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, విద్యుత్ బకాయి బిల్లులు, వైద్య సదుపాయం, స్మశాన వాటిక, పార్కులు, ఫంక్షన్ హాల్ ఇలా అనేక సమస్యల ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి దళిత కాలనీల్లో కనీస సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. గెలిచిన అభ్యర్థులు ప్రచారంలో వారు ఇచ్చిన హామీలను పరిశీలిస్తే.

**21 వ వార్డు కౌన్సిలర్ వారి కార్యచరణ హామీలు**

మరెమ్మ కుంటలో అంబేద్కర్ కళాభవనం (మాదిగ భవనం) నిర్మాణానికి నేను కృషి చేస్తా, కూరగాయల మార్కెట్ యార్డును పూర్తి చేయించి, బైక్ స్టాండ్, బ్యాంక్ /ఏటీఎం తో ఉపాధి అవకాశాలు కల్పిస్తా.భగీరథ త్రాగునీటి సరఫరా, వీధి లైట్లు, డ్రైనేజీ సమస్యలుపరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా, స్మశాన వాటిక సౌకర్యాలు ఎస్సి వర్గాలందరికీ అందేలా కృషి చేస్తా, వార్డులో ఆధునిక లైబ్రరీ ఏర్పుటు చేయడానికి ప్రయత్నిస్తా,పిల్లల విద్య, ఆటలు, కళల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తా, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, ట్రైనింగ్లు వచ్చేలా కృషి చేస్తా, టెన్త్, ఇంటర్, డిగ్రీలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందేలా చర్యలు తీసుకుంటా. రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వ పథకాలు 100% అర్హులకు అందేలా నేను కృషి చేస్తా,ఎస్సి లు, కూలీలు, చిరు వ్యాపారులకు న్యాయమైన వాటా కోసం నేను పోరాడుతా,అభివృద్ధి పనుల్లో పైసా అవినీతికి తావులేకుండా, పూర్తి పారదర్శకతతో బాధ్యతా యుతంగా వ్యవహరిస్తా, ప్రభుత్వం నుండి అమలు కావాల్సిన పథకాలను అర్హులైన అందరికి అందేలా నా వంతు! కృషి చేస్తా అని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కావున ఇప్పుడు గెలిచారు కాబట్టి వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

**5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బాపనిపల్లి వెంకటేష్ ఎలక్షన్ మేనిఫెస్టో**

5వ వార్డులోని ఇందిరా కాలనీ, బాల నగర్, వశ్యతాండ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాపనిపల్లి వెంకటేష్ హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించారు. వారు కూడా వార్డులో ఉండే కొన్ని సమస్యలు పరిష్కరిస్తానని వార్డు ప్రజల దృష్టికి తీసుకెళ్లారు.ఇందిరా కాలనీ, బాల్ నగర్, వశ్య తాండల్లో వీధి వీధికి సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయిస్తా, ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో పార్కు,సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్మాణం చేపడతాం.వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్లు నూతనంగా నిర్మిస్తాను. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయిస్తాను.ఎస్సి 5వ వార్డులో ఉన్న అంబేద్కర్ కళాభవనాన్ని వార్డు ప్రజలకు వినియోగంలోకి తీసుకొస్తాను. వార్డులోని ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తాను. వార్డులోని కొత్తగా హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయిస్తాను. మేఘా రెడ్డి చొరవతో 5వ వార్డులోని యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అన్నారు. కావున ఇప్పుడు గెలిచారు కాబట్టి వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. పట్టణ అభివృద్ధిలో మిత్రపక్షాల సహకారం అవసరమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సి.పి.ఎం పార్టీకి స్నేహహస్తం పొత్తులో బాగంగా రెండు సీట్లలో (18,21 వార్డ్ లలో) పుట్ట.ఆంజనేయులు,మదన్ కేటాయించడం జరిగింది. బిఆర్ఎస్ మద్దతుతో 18 వ వార్డు అభ్యర్థి గంధం మదన్ 330 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ముగ్గురు కలిసి పట్టణంలో ఉన్న దళిత వాడలో ఉండే పలు సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి పాటుపడాలి దళితవాడ ప్రజలు, పెద్దలు, మేధావులు, యువత, మహిళలు కోరారు.

## బీసీ అభ్యర్థులకే చైర్మన్ పదవి ఇవ్వాలి

### గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

### అత్యధిక స్థానాలు గెలుచుకున్న బీసీ అభ్యర్థులకే చైర్మన్ పదవి ఇవ్వాలి

### వ్యాపారస్తులు, ధన బలం ఉన్నవారు ప్రజలకు సేవ ఎలా చేస్తారు నిత్యం ప్రజల వెంట ఉన్న బీసీలకి చైర్మన్ పదవి ఇవ్వాలి.

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్



వనపర్తి ప్రతినిధి, **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** వనపర్తి పట్టణంలో మేజర్ గ్రామపంచాయతీ,ఉ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి బీసీలకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం అనవాయితి గా వస్తుందని, అలాకాదని అగ్రవర్ణాలకు అమ్ముడుపోయి వారికి ఇస్తే వనపర్తి బీసీలంతా ఏకమవుతారని హెచ్చరించిన అఖిలపక్ష ఐక్యవేదిక, బీసీ సంఘాల వేదిక.మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, మాట్లాడుతున్న అధ్యక్షుడు డా"సతీష్ యాదవ్. వనపర్తిలో మేజర్ గ్రామం పంచాయతీ లో డాక్టర్ బాలకృష్ణయ్య తర్వాత మున్సిపాలిటీ ఏర్పటు తరువాత లక్ష్మయ్యతో మొదలు మొన్నటి గట్టు యాదవ్, మహేశ్ వరకు బీసీలకే మున్సిపల్ చైర్మన్ ఇవ్వడం ఆనవాయితీగా మారిందనీ, ఇప్పుడు వచ్చి డబ్బులు రాజకీయంతో అగ్రవర్ణాలకు ఇస్తే బీసీ సంఘాలు వనపర్తి బీసీలు ఊరుకోరని ఎట్టి పరిస్థితిలో బీ.సీ లకే చైర్మన్ పదవి ఇవ్వాలని డా"సతీష్ యాదవ్ ఆయా అధిష్టానాలకు అల్టిమేట్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఎందుకంటే గతంలో జనరల్ వచ్చినప్పుడు లోకనాథ్ రెడ్డి నీ కాదని లక్ష్మయ్యకి ఇవ్వడం జరిగిందని నాలాగే కంటిన్యూ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ బీసీలకు ఇవ్వకపోతే వనపర్తి లో ధర్నాలు, బందులకు పిలుపునివ్వడం జరుగుతుందని ఎట్టి పరిస్థితుల్లో బిసి కౌన్సిలర్లు అందరూ ఏకతాటిపై ఉండి బీ.సీ లకే చైర్మన్ ఇచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రామస్వామి, శివకుమార్, రమేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యప్రభవాహనంపై శ్రీ సూర్యనారాయణస్వామి అభయం

### పరవశించిన భక్త జనం

### ఫిబ్రవరి 15న రథోత్సవం





తిరుపతి, **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం 8 గంటలకు ఆదిత్య మండలం సూర్యప్రభ వాహనంపై ఖడ్గం, గద, విల్లు ధరించి శ్రీ సూర్యరాయణస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**ఆయురారోగ్యప్రాప్తి :** సూర్యుడు సకల రోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, సూపరింటెండెంట్ శ్రీ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు శ్రీ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ మునికుమార్, శ్రీ ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 15న రథోత్సవం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన ఆదివారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 6.30 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 7.45 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామి కనువిందు



తిరుపతి, **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వరస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## ఓడిన అభ్యర్థులను ఓదార్చి ధైర్యం నింపిన నిరంజనుడు

### ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ప్రజా జీవితములో నిలదొక్కుకుంటారు

### ప్రజాసేవకు అధికారమే పరమావధి కాదు

### ఓటమి గెలుపుకు నాంది

### నైరాశ్యం వద్దు నిత్యం ప్రజలలో ఉండండి

### నాయకులను,కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం





వనపర్తి ప్రతినిధి, **ఫిబ్రవరి 14 (హంస కలంన్యూస్):** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రజాస్వామ్యం లో నాయకుల పాత్రకు స్ఫూర్తినిచారు.శినివారం మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులను ఇంటింటికి తిరిగి ఆప్యాయంగా పలకరించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.నాయకుల కష్టాలు పంటికింద బిగపట్టుకోవాలని పదిమందిలో ప్రదర్శించ రాదని, మనోధైర్యంతో ముందుకు సాగాలని హితవు పలికారు.రాజకీయాలలో మహానుభావులు ఎందరో ఓడిపోయి నిరాశ చెందకుండా ఎంతో ఎత్తుకు ఎదిగారని అన్నారు.అధికారంలో ఉన్నపుడు అందరూ ఉంటారు ప్రతిపక్షములో నా వెంట ఉన్నవారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా అని భరోసా కల్పించారు. పార్టీని, నాయకుణ్ణి నమ్ముకున్న వాళ్లకు భవిష్యత్తు ఉంటుందని రాబోయే ప్రభుత్వం కె.సి.ఆర్ ది అని అందరికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడి ఎన్నికలో హోరాహోరీగా పోరాడిన మీ పోరాట స్ఫూర్తి అభినందనీయం అని కొనియాడారు.నిరంజన్ రెడ్డి వెంట బోలెమోని.లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్, వాకిటి.శ్రీధర్,కురుమూర్తి యాదవ్,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.



# పెద్ది ఐటమ్ కోసం పెద్ద క్యూ ఉందా..?

...ద్ది సినిమా ఫస్ట్ షాట్ చూసిన ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా అన్న రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బుచ్చి బాబు సన కాంబినేషన్ లో వస్తున్న సినిమా పెద్ది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. అకాడమీ అవార్డ్ విన్నర్ ఏ.ఆర్ రెహమాన్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. పెద్ది ఫస్ట్ షాట్ తోనే సినిమాపై భారీ హైప్ ఎక్కించేశాడు డైరెక్టర్. పెద్ది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో పీరియాడికల్ మూవీగా పెద్ది వస్తుంది. ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ కూడా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. పెద్ది సినిమా ఫస్ట్ షాట్ చూసిన ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా అన్న రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. ఐతే ఈ సినిమా విషయంలో ప్రతీది కూడా పర్ఫెక్ట్ గా ప్లాన్ చేస్తున్నాడట బుచ్చి బాబు. ఈ క్రమంలో పెద్ది సినిమాలో స్పెషల్ ఐటం సాంగ్ అది కూడా నెక్స్ట్ లెవెల్ లో ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పెద్ది సాంగ్స్ ఒక రేంజ్ లో ఉంటాయని తెలుస్తుండగా ఈ స్పెషల్ ఐటెం సాంగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటున్నారు. ఐతే పెద్ది మేనియా చూశాక తప్పకుండా ఈ స్పెషల్ ఐటెం సాంగ్ కి స్టార్ హీరోయిన్ ని తీసుకుంటారని అనుకుంటున్నారు. స్టార్ హీరోయిన్స్ కూడా సినిమాలకు ఈక్వల్ గా ఐటెం సాంగ్స్ మీద ఆసక్తి చూపిస్తున్నారు. ఐతే పెద్ది ఐటెం సాంగ్ లో నటించే హీరోయిన్ ఎవరన్న దాని మీద చర్చ మొదలైంది. పూజా హెగ్డే, రష్మిక మందన్న లాంటి హీరోయిన్స్ పేర్లు వినిపిస్తున్నాయి. ఐతే బుచ్చి బాబు ప్లానింగ్ ఎలా ఉందో చెప్పడం కష్టం. .. అదీగాక సినిమా ఇంకా షూటింగ్ నడుస్తుంది. స్టార్ సినిమాలకు ఐటెం సాంగ్ ఎప్పుడైనా కూడా చివర్లో షూట్ చేస్తారు సో తప్పకుండా పెద్ది సినిమా స్పెషల్ సాంగ్ విషయంలో మేకర్స్ నెక్స్ట్ లెవెల్ లో ప్లాన్ చేసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. ఐతే సాంగ్ చేసేది ఎవరైనా రెహమాన్ మ్యూజిక్ కి థియేటర్ దద్దరిల్లిపోవాల్సిందే అనిపించేలా ఉంటుందని అంటున్నారు. పెద్ది ఫస్ట్ షాట్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించిన రామ్ చరణ్ సినిమాతో ఏ రేంజ్ రికార్డులు బద్దలు కొడతాడన్నది చూడాలి. 2026 మార్చి ఎండింగ్ లో పెద్ది రిలీజ్ లాక్ చేశారు. ఐతే అనుకున్న డేట్ కి సినిమా వచ్చేలా చేస్తారా లేదా అన్నది చూడాలి.




# మాస్ జాతర కోసం ఫ్యాన్స్ వెయిటింగ్..!

మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం చేస్తున్న సినిమా మాస్ జాతర. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను భాను భోగవరపు డైరెక్ట్ చేస్తున్నారు. మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం చేస్తున్న సినిమా మాస్ జాతర. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను భాను భోగవరపు డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాకు మాస్ జాతర టైటిల్ లాక్ చేశారు. రవితేజ లోని మాస్ ఎనర్జీని పర్ఫెక్ట్ గా వాడుకుని ఈ సినిమా చేస్తున్నట్టు చెబుతున్నారు. ధమాకా తర్వాత సోలోగా హిట్ కొట్టేందుకు నానా కష్టాలు పడుతున్నాడు రవితేజ. చేయడానికి క్రేజీ సినిమాలు చేస్తున్నా అందులో ఒక్కటి కూడా పర్ఫెక్ట్ హిట్ అందించట్లేదు. అందుకే ఈసారి టార్గెట్ అసలు మిస్ అవ్వకూడదని ఫిక్స్ అయ్యి ఈ సినిమా చేస్తున్నాడు. సామజవరగమన సినిమాతో సూపర్ హిట్ అందుకున్న రైటర్ భాను డైరెక్షన్ లో వస్తున్న ఈ మాస్ జాతర ఫ్యాన్స్ కి నిజంగానే జాతర ఫీల్ తెచ్చేలా చేస్తుందని అంటున్నారు. అంతేకాదు ధమాకా కాంబో రిపీట్ చేస్తున్నారు కాబట్టి సినిమా ఆ రేంజ్ హిట్ అందుకుంటుందని అంటున్నారు. ధమాకాలో రవితేజ, శ్రీలీల కలిసి నటించారు. ఆ సినిమాలో ఇద్దరి జోడీ అదిరిపోయింది. మాస్ జాతరకి కూడా అలాంటి ఫలితం తెచ్చేలా చిత్ర యూనిట్ తెగ కష్టపడుతున్నారు. అసలైతే సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ మధ్యలో ఈ సినిమా షూటింగ్ టైం లోనే రవితేజ షోల్డర్ కి దెబ్బ తగలడం వల్ల రెస్ట్ తీసుకున్నాడు. ఐతే మాస్ జాతర షూటింగ్ అప్డేట్స్ ఇంకా బయటకు రాలేదు. సినిమా కనీసం సమ్మర్ కైనా ప్రేక్షకుల ముందుకు తెస్తారా లేదా ఈ ఇయర్ సెకండ్ హాఫ్ కి సినిమా వాయిదా పడుతుందా అన్నది చూడాలి. రవితేజ మార్క్ మాస్ సినిమా ఇస్తే పక్కా బ్లాక్ బస్టర్ అందుకుంది. ఐతే అలాంటి జడ్జిమెంట్ ఉన్న కథలు ఆయన దగ్గరకు రావట్లేదు. లాస్ట్ ఇయర్ చివరగా వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమా అయితే రవితేజని డిజప్పాయింట్ చేసింది. మరి మాస్ జాతర అయినా మాస్ రాజాకి హిట్ కిక్ ఇస్తుందా లేదా అన్నది చూడాలి. సినిమా రిలీజ్ ఎప్పుడన్నది చెప్పకపోయినా కనీసం సినిమా అప్డేట్స్ అయినా ఇస్తే మాస్ రాజా ఫ్యాన్స్ ఖుషి అవుతారు. ఈ విషయంలో మేకర్స్ కాస్త దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ సినిమాతో పాటు రవితేజ మరో రెండు సినిమాలు లైన్ లో పెట్టాడు. వాటి అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నాయి.



# మైనస్ 30 డిగ్రీల చలిలో బికినీ బ్యూటీ సాహసం

సాక్షి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ని సంపాదించిన ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో వేడెక్కిస్తోంది. మ్యూజిక్ వీడియోలు, మోడలింగ్ అసైన్ మెంట్స్ తో పాపులారిటీ పెంచుకుంది ముంబై బ్యూటీ సాక్షి మాలిక్. ఫిట్‌నెస్ వీడియోలతోను ఇన్‌స్టాలో ఫాలోయింగ్ పెంచుకుంది. ఈ బ్యూటీ

కార్తీక్ ఆర్యన్ నటించిన సోను కే టిటు కి స్వీటీ లో బోమ్ డిగ్గీ డిగ్గీ... పాటలో మెరుపులు మెరిపించింది. సాక్షి స్టన్నింగ్ అప్పియరెన్స్ ఇప్పటికీ యూట్యూబ్ లో కుర్రకారుకు స్పెషల్ ట్రీట్ అనడంలో సందేహం లేదు. ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ని

సంపాదించిన ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో వేడెక్కిస్తోంది. తాజాగా సాక్షి పింక్ బికినీలో స్పెషల్ ఫోటోషూట్‌ని షేర్ చేసింది. ఈ ఫోటోలలో రకరకాల భంగిమల్లో సాక్షి ఇచ్చిన ట్రీట్ యువతరం హృదయాలను దోచుకుంది. పింక్ బికినీలో సాక్షి అందాల జాతర ఫిదా చేస్తోంది. మైనస్ 30 డిగ్రీల చలిలో బికినీ షూట్ లో పాల్గొన్నట్టు సాక్షి తెలిపింది. గత వారం 30 డిగ్రీల వేడి వాతావరణంలో ఉన్నాను. ఇప్పుడు చలికి గడ్డకట్టే వాతావరణంలో ఫోటోషూట్ లో పాల్గొన్నట్టు వెల్లడించింది. ఈ ముంబై బ్యూటీ టాప్ మోడల్ గా టీవీ కమర్షియల్స్ తో ఆడియెన్ కి చేరువైంది. మారుతి ఆటో ఎక్స్ పో-2020 వేదికపై బ్రాండ్ అంబాసిడర్ గా హృదయాలను దోచుకుంది. ఆ తర్వాత సాక్షి సినీరంగంపై దృష్టి సారించింది. సాక్షి మాలిక్

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించింది. నోయిడాలోని జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని పూర్తి చేసింది. కళాశాల సమయంలో ఆమె ఫ్యాషన్ షోలలో పాల్గొన్నది. గ్రాడ్యుయేషన్ తర్వాత, సాక్షి మాలిక్ ముంబైకి వెళ్ళింది. నైకా, పిసి జ్యువెలర్‌తో సహా బ్రాండ్‌ల టెలివిజన్ వాణిజ్య ప్రకటనల కోసం మోడలింగ్ చేసింది.. 2018లో సోను కే టిటు కి స్వీటీ లో నటిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. 2020 తెలుగు సినిమా వి(నాని-ఇంద్రగంటి-సుధీర్ బాబు)లో కమర్షియల్ సెక్స్ వర్కర్ గా తన ఫోటోని ఉపయోగించుకున్నారు. దీనికి అభ్యంతరం చెబుతూ సాక్షి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. మార్చి 2021లో హైకోర్టు అమెజాన్ ప్రైమ్‌ను ఆ సినిమాను తొలగించాల్సిందిగా ఆదేశించింది. అనుమతి లేకుండా ఫోటోను ఉపయోగించినందున సాక్షి కేసు ఫైల్ చేసింది. అటుపై వి సినిమాని ఓటీటీ నుండి తొలగించారు. అయితే వివాదాన్ని మేకర్స్ మాట్లాడి పరిష్కరించుకున్నారు.

# ఆ రోజు రష్మిక పెళ్లిని వదులుకోకపోతే?




2016లో కిరిక్ పార్టీతో కన్నడ సినీపరిశ్రమకు పరిచయమైన రష్మిక మందన్న తన తొలి చిత్ర కథానాయకుడు రక్షిత్ శెట్టితో ప్రేమలో పడ్డారు. అవును.. ఆరోజు నిశ్చితార్థం అయిన కథానాయిక, పెళ్లితో కెరీర్‌ని ముగించి ఉంటే ఇంతటి చరిత్ర ఉండేదా? నేషనల్ క్రష్‌గా ప్రజల నుంచి నీరాజనాలు అందుకుని ఉండేదా? పాన్ ఇండియన్ స్టార్ గా గుర్తింపు దక్కేదా? అసలు ఛాన్సే లేదు. సినీప్రపంచంలో మ్యారీడ్ హీరోయిన్లకు నో ఛాన్స్. కారణం ఏదైనా రష్మిక మందన్న తన కెరీర్ కోసం తీసుకున్న గేమ్ ఛేంజింగ్ డెసిషన్ ఎప్పటికీ చర్చల్లో నిలుస్తుంది. 2016లో కిరిక్ పార్టీతో కన్నడ సినీపరిశ్రమకు పరిచయమైన రష్మిక మందన్న తన తొలి చిత్ర కథానాయకుడు రక్షిత్ శెట్టితో ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత ఆ ఇద్దరికీ నిశ్చితార్థం అయింది. కానీ రష్మిక తన కెరీర్ కోసం అతడిని వదులుకుంది. పెళ్లిని రద్దు చేసుకుంది. తెలుగులో ఛలో చిత్రంలో అవకాశం అందుకుంది. ఆ సినిమాతో హిట్టందుకుని, తర్వాత టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగేసింది. ఇప్పుడు నేషనల్ క్రష్ గా, జాతీయ స్థాయిలో హవా సాగిస్తోంది. పుష్ప, పుష్ప 2 చిత్రాలతో రష్మిక రేంజ్ ఏ స్థాయికి చేరుకుందో చూస్తున్నదే. పుష్ప 2, యానిమల్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో రష్మిక పేరు జాతీయ స్థాయిలో మార్మోగింది. కిరిక్ పార్టీ విడుదలై ఎనిమిదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఈ సినిమాని నిర్మించిన రిషబ్ శెట్టి తన సోదరుడు, చిత్రకథానాయకుడైన రక్షిత్ శెట్టి పేరును మాత్రమే ప్రస్తావిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడా తాను రాసిన సోషల్ మీడియా నోట్ లో రష్మిక పేరును ప్రస్తావించకపోవడం చర్చకు వచ్చింది. తన సోదరుడిని రష్మిక మోసం చేసిందనే అభిప్రాయం రక్షిత్ శెట్టికి ఉందా? అంటూ నెటిజనులు ప్రశ్నిస్తున్నారు. లో రిషబ్ శెట్టి పోస్ట్ ఇలా ఉంది. 8 సంవత్సరాల క్రితం హృదయాలను తాకిన... లెక్కలేనన్ని జ్ఞాపకాలను సృష్టించిన ప్రయాణం ప్రారంభమైంది. కిరిక్ పార్టీని చాలా ప్రత్యేకం చేసిన మీ ప్రేమ- మద్దతుకు ధన్యవాదాలు. రక్షిత్... ఈ మరపురాని ప్రయాణానికి చాలా ధన్యవాదాలు అని రాసారు. అయితే ఈ నోట్‌లో ఎక్కడా రష్మిక మందన్న పేరును ప్రస్తావించలేదు. ఉద్దేశపూర్వకంగానే రష్మికను విస్మరించాడని నెటిజనులు గుర్తించారు. రక్షిత్ శెట్టి ప్రస్తుతం కన్నడ సినీరంగంలో ప్రతిభావంతుడైన నటుడు. తన సోదరుడు రిషబ్ శెట్టి పెద్ద దర్శకనిర్మాత కం నటుడు అన్న సంగతి తెలిసిందే. ఆరోజు రష్మిక ఆ పెళ్లిని రద్దు చేసుకోకపోయి ఉంటే, ఈ రోజు ఇంత పెద్ద స్టార్ అయ్యే అకాశాన్ని కోల్పోయి ఉండేదని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.



## వరుణ్ సందేశ్ 'కానిస్టేబుల్' థ్రిల్లర్

మరల ఈ ఏడాది డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్ మూవీతో థియేటర్స్ లోకి రావడానికి రెడీ అవుతున్నాడు. హీరో వరుణ్ సందేశ్ గత కొంతకాలంగా డిఫరెంట్ కథలతో ప్రేక్షకుల ముందుకొచ్చి తనని తాను స్ట్రాంగ్ తో రిప్రజెంట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఒకప్పుడు లవర్ బాయ్ ఇమేజ్ తెచ్చుకున్న వరుణ్ సందేశ్ కొంత గ్యాప్ తర్వాత గత కొంతకాలం నుంచి రెగ్యులర్ గా వరుస సినిమాలతో వస్తున్నాడు. మరల ఈ ఏడాది డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్ మూవీతో థియేటర్స్ లోకి రావడానికి రెడీ అవుతున్నాడు. 'కానిస్టేబుల్' టైటిల్ తో ఈ చిత్రం తెరకెక్కింది. తాజాగా ఈ మూవీ టీజర్ ని మేకర్స్ ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఒక విలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగిన హత్యకేసు మిస్టరీని చెందించే కానిస్టేబుల్ గా ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ కనిపించబోతున్నాడు. ఒక అమ్మాయిని అత్యంత క్రూరంగా హింసించి చంపేసిన వాడి ఆచూకీ కోసం ఇన్వెస్టిగేషన్ చేస్తూ హంతకుడిని పట్టుకోవడానికి వరుణ్ సందేశ్ ఎలాంటి ప్రయాణం చేశాడు. ఈ క్రమంలో అతనికి ఎదురైనా సవాళ్లు ఏంటనేది ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు టీజర్ బట్టి స్పష్టం అయ్యింది. ఆర్యన్ సుభాన్ ఎస్ కె ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బలగం జగదీశ్ ఈ చిత్రాన్ని జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మించారు. ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ కి జోడీగా మధులిక వారణాసి నటించింది. సూర్య,కల్పలత , మురళీధర్ గౌడ్ కీలక పాత్రలలో నటించారు. సుభాష్ ఆనంద్, గ్యాని ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. కంప్లీట్ క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన ఈ మూవీ టీజర్ అయితే యుట్యూబ్ లో ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. టీజర్ కి మంచి పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. వరుణ్ సందేశ్ ఇలాంటి కథలతో మూవీస్ చేస్తే కచ్చితంగా మరల బౌన్స్ బ్యాక్ అవుతాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వరుణ్ సందేశ్ కెరియర్ లో ఫస్ట్ టైం ఒక పోలీస్ ఆఫీసర్ గా ఈ 'కానిస్టేబుల్' చిత్రంలో కనిపించబోతున్నాడు. అతని లుక్ కూడా పెర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది. కచ్చితంగా ఈ సినిమా అతనికి సూపర్ సక్సెస్ ఇస్తుందని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. చిన్న సినిమాలుగా వచ్చిన పెద్ద సక్సెస్ లు అందుకుంటున్న మూవీస్ ఈ మధ్యకాలంలో బాగా కనిపిస్తున్నాయి. వాటి తరహాలోనే ఈ చిత్రం కూడా ఆదరణ దక్కించుకుంటుందని సినీవిశ్లేషకులు భావిస్తున్నారు.

# అందరూ అనిల్ రావిపూడిని చూసి నేర్చుకోవాలి!

టాలీవుడ్ లో ఎస్.ఎస్ రాజమౌళి తర్వాత అపజయం ఎరుగని దర్శకుడు అనిల్ రావిపూడి అని చెప్పాలి. టాలీవుడ్ లో ఎస్.ఎస్ రాజమౌళి తర్వాత అపజయం ఎరుగని దర్శకుడు అనిల్ రావిపూడి అని చెప్పాలి. రైటర్ గా కెరీర్ ప్రారంభించిన అనిల్.. 'పటాస్' సినిమాతో డైరెక్టర్ గా పరిచయమయ్యారు. అప్పటి నుంచీ వరుస విజయాలు అందుకుంటూ కమర్షియల్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అనిల్ తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారంటీ అనే పేరు ఇండస్ట్రీలో పడిపోయింది. అంతేకాదు తక్కువ రోజుల్లో సినిమా తీసి బెస్ట్ అవుట్ పుట్ తీసుకొస్తాడనే పేరు కూడా సంపాదించుకున్నారు. అందుకే ఆయన్ని ప్రొడ్యూసర్స్ డైరెక్టర్ అంటుంటారు. ప్రస్తుతం తెలుగులో చాలా ఫాస్ట్ గా సినిమాలు తీసే అగ్ర దర్శకులలో అనిల్ రావిపూడి ముందు వరుసలో ఉంటారు. సాధారణంగా స్టార్ హీరోలతో వర్క్ చేసే డైరెక్టర్లు అందరూ, ఒక సినిమాని కంప్లీట్ చేయడానికి ఏళ్లకు ఏళ్ళు సమయం తీసుకుంటారు. కానీ అనిల్ మాత్రం ఎంత పెద్ద హీరో అయినా సరే, చాలా అంటే చాలా తక్కువ డేస్ లో సినిమాని పూర్తి చేసి నిర్మాతల చేతిలో పెడతారు. అనుకున్న సమయానికి రిలీజ్ కు రెడీ చేస్తుంటారు. ఆయన స్క్రిప్ట్ దశలోనే ఎడిటింగ్ చేసుకోవడం, సినిమాకి ఎంత అవసరమో అంతే ఫుటేజీని షూట్ చేయడం, వేస్టేజ్ లేకుండా చూసుకోవడం దీనికి కారణమని చెప్పాలి.అనిల్ రావిపూడి డైరెక్ట్ చేసిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా సంక్రాంతి పండగకు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో విక్టరీ వెంకటేష్ హీరోగా నటించారు. 'ఎఫ్ 2' 'ఎఫ్ 3' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత దర్శక హీరోల కాంబినేషన్ లో రూపొందిన ఈ హ్యాట్రిక్ మూవీపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రాన్ని కేవలం 72 రోజుల్లోనే పూర్తి చేసినట్లు అనిల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. పొంగల్ కి రిలీజ్ చెయ్యాలని టార్గెట్ గా పెట్టుకొని, అన్నీ పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకొని షూటింగ్ చేసినట్లుగా తెలిపారు. వేస్టేజ్ జరగకుండా చూసుకున్నామని, కేవలం 5-6 నిమిషాల ఫుటేజీ మాత్రమే ఎడిటింగ్ లో పోయిందని చెప్పారు. "సంక్రాంతికి వస్తున్నాం సినిమా 72 డేస్ లో ఫినిష్ అయిపోయింది. 'ఎఫ్ 2' మూవీ 74 రోజుల్లో చేశాం. ఎప్పుడైతే వర్కింగ్ డేస్ తక్కువ ఉన్నాయో, ఆటోమేటిక్ గా ప్రాజెక్ట్ సేఫ్ హ్యాండ్స్ లో ఉన్నట్లే. ఈ సినిమాకి ఎంత క్వాలిటీ అవసరమో అంత క్వాలిటీతో చేసాం. 100 శాతం అవుట్ పుట్ బాగా వచ్చింది. విజువల్స్ చాలా బాగా వచ్చాయి. థియేటర్ లో కూర్చొని చూసే ఆడియన్ కి గ్రాండ్ గా ఉందని అనిపించేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వలేదు. సెకాండాఫ్ కోసం ఒక సెట్ కూడా వేసాం. ఎక్కడ ఎంత అవసరమో అంతే బడ్జెట్ పెట్టుకున్నాం. మనం ఎంత తక్కువ వర్కింగ్ డేస్ లో చేస్తే, బడ్జెట్ అంత ఫ్రెండ్లీగా ఉంటుంది. సెట్లు వేసినా భారీ బడ్జెట్ పెట్టినా వర్కింగ్ డేస్ లో చెయ్యాలి. స్క్రిప్ట్ లోనే ప్రాపర్ ఎడిటింగ్ చేసుకున్నాం. పేపర్ లో ఎన్ని నిమిషాల సీన్ రాసుకుంటే అంతే తీసాం. 2 గంటల 26 నిమిషాలు ఫుటేజీ తీస్తే, ఫైనల్ రన్ టైం 2 గంటల 21 నిమిషాలు వచ్చింది. 5-6 నిమిషాలు మాత్రమే ట్రిమ్మింగ్ లో పోయింది. వేస్టేజ్ జరగకుండా చూసుకున్నాం" అని అనిల్ చెప్పారు. ఒక సినిమా కోసం మూడు నాలుగేళ్లు పని చేసి, నాలుగు గంటల ఫుటేజీ తీసి 1 గంట ఎడిటింగ్ లో ట్రిమ్ చేస్తున్న ఈరోజుల్లో.. ఎంత లెన్త్ అనుకుంటే అంతే నిడివితో సినిమా చేయడం మామూలు విషయం కాదు. అది కూడా ఒక పెద్ద హీరోతో అంత తక్కువ రోజుల్లో సినిమా చేయడం అంటే అనిల్ రావిపూడి గ్రేట్ అనే చెప్పాలి.